క్లుప్తంగా

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన మైనార్టీ ప్రతినిధులు



న్యూశాయంపేట : ఇటీవల తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్‌ను వరంగల్‌కు చెందిన ముస్లిం మైనారిటీ ప్రతినిధులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందించారు. కలిసిన వారిలో వరంగల్ ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సుభాన్, హబీబ్‌ఖాన్, మహ్మద్ మోహినుద్దీన్ తదితరులు ఉన్నారు.

'కుడా' చైర్మన్‌ను కలిసిన కాలనీ కమిటీ సభ్యులు



హన్మకొండ అర్బన్ : ఇటీవల కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రామిరెడ్డిని ప్రగతిమిత్ర టీచర్స్ కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకే అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో చేపట్టాల్సిన రోడ్ల మరమ్మతులు, దేవాలయ పార్కులో వాకింగ్‌ట్రాక్, ఫౌంటేన్ మరమ్మతులు, కమ్యూనిటీ బిల్డింగ్ నిర్మాణ పనుల పూర్తి చేయడం పట్ల చొరవ చూపాలని కోరారు. కలిసిన వారిలో కాలనీ కమిటీ సభ్యులు రామిరెడ్డి, పుల్లయ్య, వల్లంపట్ల నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'ఇది కల కాదు'ను ఆదరించండి

నయీంనగర్: మంచి సందేశంతో పాటు కామెడీ యాక్షన్‌తో కూడిన 'ఇది కల కాదు' చిత్రాన్ని ఆదరించాలని చిత్ర దర్శకుడు అదీబ్ నజీర్ కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రేమపేరుతో నేటి సమాజంలో జరుగుతున్న మోసాలు, కామాంధుల కపట ప్రేమకు బలవుతున్న అమ్మాయిలు, హానర్ కిల్లింగ్, మత ఘర్షణలు అరికట్టాలనే నేపథ్యంలో ఈ చిత్రం ఉంటుందన్నారు. తారాగణం నమిత, షఫీ, దానిక సింగ్, పూజిత, బూర విద్యాసాగర్, శ్రీజ నటించారన్నారు.

హిందూముస్లింలు కలిసి పండుగలు జరుపుకోవాలి



మడికొండ: హిందూ–ముస్లింలు కలిసి మెలిసి పండుగలను జరుపుకోవాలని రాష్ట్ర ఆయిల్ ఫామ్, సీడ్స్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సూచించారు. కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన పీర్ల పండుగలో జంగా రాఘవరెడ్డి–సుజాత దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి మొహర్రం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విభాగాల్లో అధిపతులుగా నియమితులైన డాక్టర్ సిహెచ్.రాధిక, ఎస్.రమణ, కె.బిక్షాలు, టి.జగన్మోహన్‌రాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్యాంపస్‌లోని అకడమిక్ కమిటీ హాల్‌లో వారితో రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి సమావేశం నిర్వహించి విభాగాల అధిపతులకు ఉన్న బాధ్యతల గురించి వివరించారు. సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్లు సిహెచ్.ప్రణయ్‌కుమార్, డాక్టర్ కోలా శంకర్ పాల్గొన్నారు.

పులి రవికి సన్మానం



కేయూ క్యాంపస్ : అమెరికా సంయుక్త రాష్ట్రాల వాషింగ్టన్ డీసీ లోని ఇంటర్నేషనల్ సొల్యూషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు సీఈఓ ప్రవాస భారతీయుడు యూనివర్సిటీ పూర్వవిద్యార్థి పులి రవి మంగళవారం కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పిమల్లారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ రవిని సన్మానించారు. శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్‌లాల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలతో ప్రీ స్కూల్ విద్య

● సీడీపీఓ స్వరూప

హసన్‌పర్తి : అంగన్‌వాడీల ద్వారా పిల్లలకు ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నట్లు సీడీపీఓ స్వరూప అన్నారు. అమ్మమాట–అంగన్‌వాడీ బాటలో భాగంగా మంగళవారం 65వ డివిజన్ మధుతండా, ఆహాల్యతండాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆట పాటలతో పిల్లలకు విద్యనందిస్తామన్నారు. ప్రైవేట్ స్కూళ్లు వద్దు -అంగన్‌వాడీలు ముద్దు అంటూ నినదించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుగులోతు రాజునాయక్, సూపర్ వైజర్ ఎస్.కల్పన, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



హసన్‌పర్తి: 65వ డివిజన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీఓ స్వరూప

చిన్నపిల్లలను అంగన్‌వాడీలకు పంపించాలి

ఖిలా వరంగల్: అంగన్‌వాడీ కేంద్రంలో ప్రాథమిక విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించాలని 34, 37వ డివిజన్ కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, వేల్పుగొండ సువర్ణ అన్నారు. అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ శివనగర్, తూర్పు కోట, పడమరకోట, గిరిప్రసాద్ నగర్ కాలనీలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజా, రమాదేవీ, సరోజన ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ నేత బోగి సురేశ్, బిల్లా రాజు, ఇందిరా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రామన్నపేట : జాతీయ నూతన విధానంలో భాగంగా చిన్నపిల్లలకు ఉచిత విద్యతో పాటు బుక్స్, భోజనం, సాంస్కృతిక, ఆటలు, పాటలు, కథలు బోధించేలా ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిందని, పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం డివిజన్‌లోని పోతననగర్ అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులు, తల్లులు, గర్భిణులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు కట్కూరి నాగరాజుగౌడ్, గజ్జి రాజు, అంగన్‌వాడీ టీచర్స్‌తదితరులు పాల్గొన్నారు.



ఖిలావరంగల్ : శివనగర్ ర్యాలీలో పాల్గొన్న కార్పొరేటర్ కుమారస్వామి



రామన్నపేట : పోతన్‌నగర్‌లో..

నగిషీ కళలను బతికించుకుందాం

● నాబార్డ్ జనరల్ మేనేజర్ ఉష

ఖిలా వరంగల్ : అంతరించిపోతున్న నగిషీ కళలను స్వయం ఉపాధిని ఎంచుకుని బతికించుకుందామని తెలంగాణ నాబార్డ్ రాష్ట్ర జనరల్ మేనేజర్ ఉష అన్నారు. వరంగల్ శంభునిపేట నాగేంద్రనగర్‌లో మారి స్వచ్ఛంద సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో నాబార్డ్ ఆర్థికసహకారంతో నిర్వహిస్తున్న నగిషీ కళలపై ప్రత్యేక శిక్షణ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి చూపించాలనే లక్ష్యంతో ఇత్తడి కళలపై 25 మంది మహిళలు, పురుషులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద ఇత్తడి పలు రకాల నగిషీలు తయారు చేసి మార్కెట్లో విక్రయించి స్వయం ఉపాధి పొందాలన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 25 మంది మహిళలకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. నాబార్డ్ డీడీ ఎం.రవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాబార్డ్ అధికారి చంద్రశేఖర్, నల్గొండ నాబార్డ్ డీడీ వినయ్‌కుమార్, ఖమ్మం డీడీఎం ఎం.సుజిత్, ప్రణయ్, బ్రహ్మచారి, పరశురాములు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన శిక్షణార్థులతో జీఎం ఉష

గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

కాజీపేట రూరల్ : తెలంగాణ ప్రభుత్వం గంజాయి, మత్తు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపిందని, నివారణ దిశలో పని చేస్తున్నట్లు కాజీపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ వేముల చంద్రమోహన్ అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం–కాజీపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ సమాజంలో యువత సన్మార్గంలో ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టిందన్నారు. ప్రజలతో పాటు ముఖ్యంగా యువతకు సరైన రీతిలో అవగాహన కల్పించాలని, ప్రజలకు, యువతకు వివిధ పద్ధతుల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. కాజీపేట జంక్షన్ ముందు ప్రాంగణం, రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఫ్లెక్సీలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాజీపేట ఎక్సైజ్ ఎస్సై మమత, హెడ్‌కానిస్టేబుల్ ఖలీల్, వీరమల్లు, రషీద్, వెంకటనారాయణ, అయాబ్ పాల్గొన్నారు.



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్

బదిలీ అయినా.. అక్కడే తిష్ట!

● ట్రాన్స్‌ఫరై మూడు నెలలు.. స్టేషన్ వీడని ఎస్సై

● ఠాణాలో ఆయనదే ఆధిపత్యం

హసన్‌పర్తి: నగరంలోని ఓ స్టేషన్‌కు చెందిన ఎస్సై ఏడాది క్రితం బదిలీపై వచ్చాడు. ఈ ఎస్సైపై అనేక ఆరోపణలున్నాయి. రాజకీయ పలుకుబడితో ఇక్కడ పోస్టింగ్ దక్కించుకున్నాడు. ఈనేపథ్యంలో మూడు నెలల క్రితం ఎస్సైని తొర్రూరుకు బదిలీ చేస్తూ.. ఉత్తర్వులు జారీ చేశారు. 24 గంటల్లో రిలీవ్ కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయినప్పటికీ సదరు ఎస్సై మాత్రం ఠాణాను వీడలేదు. హౌజ్ ఆఫీసర్ కూడా ఆయనను రిలీవ్ చేయలేదనే ఆరోపణలున్నాయి. ఆ స్టేషన్‌కు అతనే కీలకంగా వ్యవహరిస్తున్నాడు. స్టేషన్‌కు ముగ్గురు ఎస్సైలుండగా.. అతడికే అడ్మిన్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈస్టేషన్‌కు మూడు క్లస్టర్లు ఉండగా.. కీలక క్లస్టర్‌కు ఆ ఎస్సై ఇన్‌చార్జ్. చిన్న చిన్న గొడవలు, ల్యాండ్ సెటిల్‌మెంట్లు, భార్యాభర్తల పంచాయితీలు ఇతడే చూసుకుంటున్నట్లు, ఆమ్దానీ బాగా వస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతన్నాయి.

సెటిల్‌మెంట్‌లో సగం..

పోలీస్ స్టేషన్‌కు వచ్చే పంచాయితీ సెటిల్ చేయడానికి ఓ గ్యాంగ్ ఉంది. ఆ పంచాయితీ బాధ్యతలు ఆ గ్యాంగ్‌కు అప్పగిస్తాడని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సెటిల్‌మెంట్ అయితే.. వచ్చిన డబ్బుల్లో నుంచి ఆ ఎస్సైకి సగం ముడుతోందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆమ్దానీ వచ్చే ఈ స్టేషన్‌ను ఎస్సై వదలడం లేదని చర్చ జరుగుతోంది.

బీరన్న బోనాలకు సర్వం సిద్ధం

ఖిలా వరంగల్: తొలి ఏకాదశి పండుగ సందర్భంగా బుధవారం వరంగల్ ఉర్సు కరీమాబాద్‌లోని శ్రీ బీరన్న ఆలయంలో బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ పరిసరాల్లో బల్దియా అధికారులు తాగునీటి ఏర్పాట్లు చేశారు. ఆలయంలో కురుమ కులస్తులే కాకుండా స్థానికంగా ఉండే ఇతర కులస్తులు కూడా స్వామివారిని దర్శించుకునేందుకు వస్తుంటారు. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య ఆధ్వర్యంలో వరంగల్ ఏసీపీ నందిరామ్‌నాయక్ పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. కురుమల ఉపవాస దీక్షతోనే బీరన్నకు నైవేద్యంగా బోనాన్ని సమర్పించనున్నట్లు ఆలయ చైర్మన్ రవి తెలిపారు.

ప్రతీ విద్యార్థికి సీటు ఇవ్వాలి

విద్యారణ్యపురి: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి నుంచి 9వ తరగతి వరకు రాతపరీక్షలు నిర్వహించి ఫలితాలు ఇచ్చారని కొన్ని సీట్లు కేటాయించినప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో సీట్లు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని దరఖాస్తు చేసుకున్న ప్రతీ విద్యార్థికి సీటు ఇవ్వాలని యూఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని గిరిజన సంక్షేమ గురుకులాల ఆర్‌సీఓ వెంకన్నకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యూఎస్‌ఎఫ్ఐ నాయకులు బాలగోని రాజేష్, రాజేష్, మహేష్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

ఖిలా వరంగల్: వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు చెందిన బేతి రాజేశ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆకలితో అలమటిస్తున్న బాధిత కుటుంబానికి మంగళవారం ఉర్సు రంగలీల మైదానం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి రూ.5,100 ఆర్థిక సాయం అందజేశారు. అందించిన వారిలో వాకర్స్ ప్రతినిధులు కస్తూరి రాజు, గుడిమల్ల మోహన్, కుమార్, రవియాదవ్, రమేష్‌బాబు, తాళ్లకుమార్, శ్రీనివాస్, కుమార్, కిరణ్, తదితరులు ఉన్నారు.

నిరుపేదలను దత్తత తీసుకోవాలి

● లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి

హసన్‌పర్తి : నిరుపేదలను దత్తత తీసుకుని వారికి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. హసన్‌పర్తి లయన్స్‌క్లబ్ శాఖ నూతన ప్రమాణస్వీకారం మంగళవారం జరిగింది. స్థానిక మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 216 దేశాల్లో లయన్స్‌క్లబ్ విస్తరించి ఉందన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఇనుము కృపాకర్, కార్యదర్శిగా నేదునూరి కుమారస్వామి, కోశాధికారిగా డాక్టర్ శేఖర్‌లు బాధ్యతలు చేపట్టారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి గోపరాజు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్‌పర్సన్ జనప్పరెడ్డి రాజిరెడ్డి, డిస్ట్రిక్ట్ ఉపగవర్నర్ చంద్రశేఖర్ ఆర్య, రెండో గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, జిల్లా లీడర్‌షిప్ సమన్వయ కర్త డాక్టర్ అజిత్‌కుమార్, జోన్ చైర్‌పర్సన్ డాక్టర్ భాస్కర్‌రావు, మార్కెటింగ్ కో–ఆర్డినేటర్ కల్యాణపు రాజమౌళి, పీఆర్‌ఓ రాంగోపాల్, డిస్ట్రిక్ట్ చైర్మన్లు శ్రీనివాస్, సుధీర్, రజనీకాంత్, పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న అధ్యక్షుడు కృపాకర్‌తో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

నిబంధనల పేరుతో అన్యాయం చేయొద్దు

● రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ చందర్‌రావు

వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ నిబంధనల పేరుతో రైతులకు అన్యాయం చేయొద్దని రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ హనుమకొండలో నిర్వహించిన 'రైతు–డిక్లరేషన్' బహిరంగ సభలో రాహుల్‌గాంధీ ప్రకటించిన విధంగా రూ.2 లక్షల రుణమాఫీ రైతాంగాన్ని ఎంతగానో ఆకర్షించినందున పార్టీకి అండగా నిలిచారని అన్నారు. ఇప్పుడు నిబంధనల పేరుతో కొంత మంది రుణమాఫీకి అనర్హులు చేయడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు రైతులకు అన్యాయం చేసే విధంగా ఉన్నాయని, కుటుంబానికి గుర్తించేందుకు రేషన్‌కార్డు ప్రాతిపదికన అంటే వేరు పడిన కుటుంబాలకు గత పదేళ్లుగా ఇవ్వలేదన్నారు. కొంత మంది పట్టాదారు పాస్‌పుస్తకాలు లేనందున బంగారం తనఖాపెట్టి పంటరుణాలు తీసుకున్నారని తెలిపారు. వేరుపడిన కొత్త రైతుల రుణాలను పరిగణలోకి తీసుకోకుంటే అన్యాయం జరుగుతున్న విషయాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు. కౌలు, పోడు రైతులకు ప్రత్యేక ప్యాకేజీ కుటుంబానికి రూ.లక్షకు తగ్గకుండా ఆర్థికసాయం చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తోందన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసాద్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఫార్మసీ కళాశాలలో చదివిన విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతస్థితిలో, ఖండాంతరాల్లో ఉన్నారని ఎన్నో ప్రముఖ సంస్థల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నారని మీరు కూడా భవిష్యత్‌లో ఉన్నతశిఖరాలు అధిరోహించి విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను పెంచాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.ప్రసాద్ కోరారు. మంగళవారం బీ ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ వల్లాల పృథ్వీరాజ్ ప్రాంగణ నియమకాలపై అవగాహన కల్పించారు. గ్రూప్ డిస్కషన్, రోల్‌ప్లే, సమస్యల పరిష్కారాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ యాక్టివిటీ చేశారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, బీఓఎస్ ఆచార్య జె.కృష్ణవేణి, డాక్టర్ స్వరూపరాణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

జవాన్లు, అటెండర్లను బదిలీ చేయొద్దు

వరంగల్ అర్బన్ : బల్దియాలో పనిచేస్తున్న జవాన్లను, సఫాయి కార్మికులను, అటెండర్లను, లైన్‌మెన్లను బదిలీ చేయకుండా చూడాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడేకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తెలంగాణ మునిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి జేఏసీ నాయకులు వినతిపత్రం అందచేశారు.

కెమిస్ట్రీ విభాగంలో ప్రాంగణ నియామకాలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో ప్రాంగణ నియామకాలు చేపట్టినట్లు ఆ విభాగం అధిపతి ఆచార్య సవితాజ్యోత్స్న మంగళవారం తెలిపారు. యూరిఫిన్స్ అడ్వినాస్ డిస్కవరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించామని తెలిపారు. ఐదో సంవత్సరం ఎమ్మెస్సీ ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్నారని అందులో 8 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఆమె తెలిపారు. ఎంపికైన వారికి ఇంటర్న్‌షిప్‌కు అవకాశం ఇస్తారని తెలిపారు.

కుక్కల దాడిలో వృద్ధుడికి గాయాలు



వరంగల్ : వరంగల్ ఎంహెచ్ నగర్‌లో వృద్ధుడిపై కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం రాత్రి ఇంటి ముందు కూర్చున్న నరహరిపై వీధి కుక్కలు మూకుమ్మడి దాడి చేయడంతో పలుచోట్ల గాయాలయ్యాయని కుటుంబ సభ్యులు తెలిపారు. చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. నగరంలో కుక్కల స్వైరవి హారంతో ప్రజలు ఆందోళన చెందుతున్నా పాలన యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

నయీంనగర్: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్‌సౌకర్యంతో ఆటో కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని ప్రభుత్వం మళ్లీ ఆలోచించాలని కాకతీయ ఆటోడ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆర్.రఘు కోరారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాపిడో తక్కువ ధరలకు ఆటో సౌకర్యం కల్పిస్తోందని, సీఎన్‌జీ బంకులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం 20 వేల ఆర్థికసాయం, డబుల్‌బెడ్ రూం ఇవ్వాలని కోరారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి మంగళవారం మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య బాధితులకు అప్పగించారు. ఇటీవల ఐదుగురు బాధితులు తమ సెల్‌ఫోన్లను రహదారులపై పోగొట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆచూకీ కనిపెట్టి సెల్‌ఫోన్లను మంగళవారం అప్పగించామని సీఐ తెలిపారు.

ఇళ్లకు నోటీసులు జారీ

కాశిబుగ్గ : గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ కాశిబుగ్గ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలోని కాలనీవాసులకు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన ఇళ్లకు మున్సిపల్ అధికారులు నోటీసులు పంపారు. దీంతో భయాందోళనకు గురైన శాంతినగర్, పద్మానగర్ కాలనీవాసులు మంగళవారం స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దాంతో అయన కాలనీవాసులతో సమావేశమై సమస్యను ఫోన్‌లో మంత్రి కొండా సురేఖకు వివరించారు. మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

వసతిగృహాన్ని సద్వినియోగం చేసుకోవాలి



కాజీపేట అర్బన్ : ఇంటర్ నుంచి పీజీ వర కు విద్యార్థుల సౌకర్యార్థం బీసీ బాలుర కళా శాల వసతిగృహాన్ని ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి తెలిపారు. హన్మకొండ గోకుల్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం అందజేస్తున్న వసతి గృహంలో చేరి విద్యతో పాటు నాణ్యమైన వసతి సేవలను పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సతీష్‌రెడ్డి, అధికారులు కె.శంకరయ్య, ఎస్.లక్ష్మణ్, వెంకటరమణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కేయూ పాలకమండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, డాక్టర్ నిమ్మ సుదర్శన్ అన్నారు. మంగళవారం కేయూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రొఫెసర్ ఈసం నారాయణ అధ్యక్షతన సన్మాన సభ జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ కేయూలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా సురేష్‌లాల్, సుదర్శన్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఈసం నారాయణ, కార్యదర్శి డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఆయా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక పరిస్థితులతోనే భూముల అమ్మకం

హసన్‌పర్తి: మండలంలోని సూదన్‌పల్లిలో భూస్వాముల నుంచి పోరాడి సా.ధించుకున్న భూములను ఆర్థిక పరిస్థితుల కారణంగా అమ్ముకోవడానికి సిద్ధపడినట్లు రైతులు తెలిపారు. భూములను ఎవరూ కొనుగోలు చేసిననా ప్రజాగ్రహానికి గురి కాక తప్పదని మావోయిస్ట్ జేఎండబ్ల్యూపీ కమిటీ కార్యదర్శి వెంకటేష్ హెచ్చరించిన నేపథ్యంలో రైతులు వివరణ ఇచ్చారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం సూదన్‌పల్లికి చెందిన పెసరు రాంచంద్రారెడ్డి భూముల్లో మావోయిస్టులు జెండాలు పాతినప్పటికీ ఇ ప్పటి వరకు భూస్వాములు ఎవరిపై కూడా కేసు పెట్టలేదన్నారు. సాగు చేసుకుంటున్నప్పటికీ ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదన్నారు. రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు చేసుకున్నప్పటికీ భూములపై ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని రైతులు కోడెపాక బాబు, కనకం మల్లేశం, రాజు, తిక్క సుధాకర్, బొమ్మకంటి జయమ్మలు తెలిపారు. భూములు విక్రయిస్తే దానికి రాంచంద్రారెడ్డి వారసులు సహకరించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు.

ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి



ఖిలావరంగల్: ముదిరాజ్‌లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ యూత్ అధ్యక్షుడు సంగరబోయిన ఉమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఖిలావరంగల్ తూర్పుకోట హనుమాన్ జంక్షన్‌లో ముదిరాజ్ నగర యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి సిరబోయిన వాసు ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. ముదిరాజ్ జిల్లా ప్రతినిధులు చందర్, ప్రతాప్, విజయ్, కుమార్, విజయ్, కేశవ్, శ్రీను, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

కాజీపేట అర్బన్/విద్యారణ్యపురం: మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళలు తప్పకుండా అవగాహన పెంపొందించుకోవాలని సఖి వన్‌స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, కేస్ వర్కర్ వినీల, హరిత తెలిపారు. కాజీపేట మండలం అయోధ్యపురంలో, కేయూ రోడ్డులోని మాస్టర్‌జీ హైస్కూల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సఖి వన్‌స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవలు, మహిళా చట్టాలపై అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గృహహింస, లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు 24 గంటల సఖి సేవలకు టోల్‌ఫ్రీ నంబర్ 181 లేదా 0870-2452112 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.